# మానవాతీతుడు

—బొందలకుంట సూర్యప్రకాశరావు

అది భారత్ సైనిక శిబిరం డాక్టర్ అజాద్ ప్రభాకర్ మిత్రుడే! ప్రభాకర్ అజాద్ కొరకు ఎదురు చూస్తూ ఆలోచిస్తున్నాడు అది పాక్. భారత్‌ల యుద్ధ సమయం. డిసెంబరు 24వ తేదీ సాయంకాలం. భారత ప్రధాని తీసుకున్న ఏకపక్ష నిర్ణయంతో యుద్ధం ఉదయమే అంతమైనా ఇంకా అక్కడక్కడ. తుపాకిగుళ్ళ చప్పుళ్ళు వినిపిస్తూనే ఉన్నాయి.

ప్రభాకర్ ఒక మిలటరీ ఆఫీసరు. అతనికెంతో మంది పాక్ సైనికులు ఖైదీగా పట్టుబడ్డారు. అధికారుల ఉత్తర్వుల ననుసరించి వారిని జాగ్రత్తగా మర్యాదతో చూస్తున్నారు నిన్నటి రోజు 'ఖాన్' అనే ఒక పాక్ వీరుడు పట్టుబడ్డాడు. అతడు స్పృహలో లేడు ప్రభాకర్ అతడ్ని జాగ్రత్తగా భుజం మీద వేసుకొని మోసుకొచ్చి మిత్రుడు డాక్టర్ అయిన అజాద్‌కు ఒప్పజెప్పాడు. అజాద్ 'ఖాన్' నుగురించి వివరాలు తెల్సుకొని, ప్రథమచికిత్స ముగించి 'ప్రభాకర్' అని ప్రభాకరాన్ని పిల్చాడు.

ఒక్క ఉదుటున అజాద్ దగ్గరకు చేరాడు. అజాద్ [illegible] శుభ్రంచేస్తూ, చూడు భాయి! ఈ ఖాన్‌కు ఏ ప్రమాదంలేదు ఇంకొకసారి వచ్చి ఇన్‌జెక్షన్ ఇస్తే కోలుకుంటాడు. దెబ్బలుకూడా ఏమీ పెద్దవి కాదు అజాద్ మాటలతో ప్రభాకర్ ఆదుర్దా మాయమయింది ఇరువురూ రోగి బెడ్‌కు దూరంగా ఉన్న కుర్చీలో కూచున్నారు. అజాద్ చేతులను టవలుతో తుడుచుకున్నాడు. ఆదుర్దా మాయమయింది. ఇరువురూ రోగి బెడ్‌కు దూరంగా ఉన్న కుర్చీల్లో కూర్చున్నారు. అజాద్ చేతులను టవలుతో తుడుచుకుంటూ, ప్రభాకర్ వైపు గడియారంవైపు చూచాడు ప్రభాకర్ ఎటో చూస్తూ చూడుభాయి ఒక్కరి మూర్ఖత్వంవల్ల ఎందరి ప్రాణాలు విలవిలాడ్తున్నాయో! ఒకప్పుడు సోదరులు కానీ వీరంతా మనకు శత్రువులుగా మారిపోయారు. ఎంత దురదృష్టం! ఎంతమంది ఆశాజ్యోతులు ఆరిపోతున్నాయో! ఎంతమంది జీవిత సుమాలు సౌరభ రహితంగా వాడిపోతున్నాయో! ఎంతమందిఆధారాలు కూలిపోతున్నాయో ప్రభాకర్ ఆవేదనతో అన్న ప్రతిమాటతో అజాద్ ఏకీభవిస్తున్నాడు అవునుభాయి. ఇంకా ఏదో చెప్పబోయేంతలో రోగి అటూ ఇటూ కదిలాడు. గాయాలు నెప్పుడుతున్నాయేమో ముఖంలో బాధా చిహ్నాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి

ఒక్క అంగలో అజాద్ ప్రభాకర్లు 'ఖాన్'ను సమీపించారు. అతని కళ్ళకు అంతా అస్పష్టంగా కనిపిస్తూంది (పాక్ పాలకుల హృదయంలాగా) జాద్ ఖాన్ నాడి పరీక్షిస్తున్నాడు ఏకాగ్రతతో ఖాన్ కళ్ళు పెద్దవి చేశాడు భయం భయంగా పరిసరాలు పరికించి నే నెక్కడున్నాను? నేనెక్కడున్నాను? మీరు- మీరు- ఉర్దూలో అడిగాడు ఖాన్. అననిపంతంలో. కళ్ళల్లో చెప్పలేనంత భయం తొంగి చూస్తోంది తరువాత మాటలు రావడంలేదు.

నీకేం భయంలేదు! మేము భారతీయులం! హాయిగా విశ్రాంతి తీసుకో, నిన్నేమీ చేయము మృదువుగా. ఆప్యాయంగా అభయహస్తం చూపించాడు ప్రభాకర్ మాటలు ముగిస్తూ. ఖాన్ లోతుకు పోయిన కళ్ళల్లో అనూహ్యమైన భయం. తమదేశంవారు. శత్రువులు చిక్కితే ఏంచేస్తారో తల్చుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది శత్రువునకు చిక్కి. చిత్రవధలకు గురియై చావక. ఇంకా బ్రతికియున్నాడా తను? కలా? నిజమా? భారతీయుల దయార్ద్ర హృదయులా? ఖాన్ అంతరంగం ఆశ్చర్యంతో నిండింది "ఒంట్లో ఎలావుంది! పాలు తీసుకుంటావా? వాత్సల్యంగా అడిగాడు అజాద్ కన్నుల్లో కురిసే కరుణ ఖాన్ హృదయాన్ని మెత్తగా తడిపింది అతని కళ్ళల్లో నీరు చిమ్మాయి గాజుగోళాల్లా ఉన్నాయతని కళ్ళు ఏ ప్రశ్నకు సమాధానం ఇవ్వక అస్పష్టంగా, ఏదో గొణుగుతున్నాడు.

ఆరోజుకు ఖాన్ పాలు, పళ్ళు తీసుకున్నాడు అతడికి ప్రతివిషయం ఆశ్చర్యాన్ని కలిగిస్తూంది పాలు త్రాగేందుకు గ్లాసు తీసుకోబోతూంటే గడచిన ఒక సంఘటన గుర్తుకు వచ్చింది

ఆరోజు- ఖాన్‌కు ఒక భారతీయ సైనిక వీరుడు పట్టుబడ్డాడు అతడిపేరు అహమ్మద్ అంటే ముస్లిం అన్నమాట కాని స్వజాతీయత, ఒకేజాతి అని గొంతు చించుకునే పాక్ అధికారులు ఏమాత్రం దయతలచలేదు. అధికారులందరూ కలిసి హింసించినా, ఆ వీరుడి పేరు తప్ప ఇంకే సమాచారమూ రాబట్టుకోలేక పోయారు. ఎనిమిది

# మానవాతీతుడు

రోజులు అతడికి అన్నంలేదు, నీరుఇవ్వలేదు. ఇష్టము వచ్చినట్టుగా చిత్రచిత్ర హింసలకు గురిచేశారు. దెబ్బలు తగిలిన చోటనే బాకులతో సూదులతో చితక పొడిచారు. రక్తం చిమ్ముతూన్న చోట్లలోనే ఇనుప బూట్లతో తొక్కి, రాక్షసుల్లా అట్టహాసాలు చేశారు. ఎనిమిదో రోజున అధికారులు చుట్టు ముట్టారు అహమ్మద్‌ని. ఒక గ్లాసులో పాలు ఇచ్చారు. త్రాగబోతూన్నంతలో ఒక అధికారి ఏదో అడిగాడు. నిరాకరించాడు అహమ్మద్ పాలగ్లాసును ఎగర గొట్టాడు. పాలు నేలపాలయింది. అధికారులు నవ్వుతూ. గట్టిగా. ఇంకాగట్టిగా గొంతెండి పోతున్నా, అహమ్మద్ లేచినిలబడి "రాక్షసుల్లారా ఏదోచెబుతున్నాడు- పాక్ సైనికులు అధికారులు చెవులు రిక్కించారు ఉర్దూలో అహమ్మద్. నేను చెప్పబోయే దొకటే మీరొక్క భారతీయుడ్ని హింసిస్తే, కొన్ని వేలమంది పాక్ వీరులు నూడి మసియై. మన్నులో కలుస్తారు. చచ్చేంత దాహంలో ఉన్నా రహస్యాలు బయటపెట్టి చచ్చేవాణ్ణికాను. థూ! నాది మీలాంటి కుక్కబతుకుకాదు. పాక్ అధికారి క్రోధంగా. మీదపడిన ఉమ్మిని తుడుచుకున్నాడు అహమ్మద్ కంఠం గర్జిస్తున్నట్టుఉంది- నేచెప్పేదొక్కటే మీ కపజయం తప్పదు. నిరంకుశత్వం దుర్మార్గం ఒకనాటికి కాలి కూలిపోయేవే! అనాడు కానీ నిజం తెలియదు ఇది జరిగితీరుతుంది. తప్పదు తప్పదు తప్పదు జై భారత్, అహమ్మద్ జీవన ప్రభ నిష్క్రమించింది. కిందపడిన అహమ్మద్‌ని చూచాడు ఖాన్, రక్తసిక్తమయిన గుడ్డలు, ఉండలుకట్టి, రక్తం లోతడచిన వెంట్రుకలు చారలు కట్టిన రక్తపు మరకలు, వేళ్ళు చేతుల్లో నఖాలు నరకబడి వికృతంగా ఉన్నాయి అక్కడక్కడ చర్మం కమిలిపోయింది వీపులో ఎముకలు బయటికి కనబడుతూ మాంసపు కండలు వ్రేలాడుతున్నాయి. ఖాన్ దృశ్యం చూడలేక కళ్ళు మూసుకున్నాడు' అధికారులకు అహమ్మదు మాటలు కర్ణ సూలాలు కాగా. కోపంతో తిడుతూ శవాన్ని కసిదీరా పొడిచి తమ దుర్మార్గం శిఖరాగ్రాన్ని చేరిందనిపించుకుంటూ వెళ్ళిపోయారు.

గడచిన సంఘటనహృదయంలో కదలాడగానే, చేయి వణికి పాలన్నీ నేలపాలయ్యాయి పాలగ్లాసు క్రిందబడిన చప్పుడువిని ప్రభాకర్ ఆజాదులు అక్కడికి వచ్చి, పాలను తదేకంగా తిలకిస్తూన్న ఖాన్ను చూశారు ఆజాద్ పాలు ఇష్టంలేనట్టుంది చా తాపొచ్చుగా ప్రభాకర్ ఆజాద్‌ని, ఖాన్‌ని ఇద్దరికీ పరిచయం సంబంధించేటట్లు ప్రశ్నించాడు. "ఆజాద్- ఆజాద్-" ఇది ముస్లింపేరే కదూ' ఈ దేశంలో ముస్లింలు సైనికులుగాను, డాక్టరులుగాను ఉన్నారా? తన అధికారులు చెప్పేదంతా అబద్ధపుమాటలేనా? ముస్లింలు హిందువుల మధ్య ఇంతటి సమైక్యత ఉన్నదా? ముస్లిమ్లలో ముస్లిమ్లే కీచులాడుకుంటూ, అశాంతి పూరిత జీవితాలను తనదేశంలో యీడ్చుకొస్తున్నారు. భేదాభిప్రాయాలతో గింజుకుంటూ, రాక్షస కృత్యాలకు పాల్పడుతున్నారు. ఈ దేశంలో యెంతటి ఐక్యత. సమత, ఆదరణ, ఆప్యాయత అనురాగం, మమత ప్రేమలు మా నాయకుల డిక్షనరీలలో కన్పించని పదాలు! దిగ్భ్రమ చెందాడు ఖాన్ ఆలోచిస్తూ. తన జాతిపైనే తనకి అసహ్యత కల్గుతూంది, భారతీయులు చూపుతున్న మర్యాదలతో ఆశ్చర్యపోతూ, కరిగి పోతున్నాడు అని అనుకోటంకంటే సిగ్గుతో తలవాల్చుకుంటున్నారంటే సబబుగా ఉంటుంది.

తానీ పవిత్రభూమిలో, నిష్కల్మషమైన హృదయాల మధ్య ఏల జన్మింపనైతి? ఖాన్ ఆలోచన అంతవరకు వచ్చింది.

మరురోజే క్రిస్టమస్, ఖాన్‌కు కాలక్షేపం కోసం ఏవో పుస్తకాలనిచ్చారు. ఆజాద్, ప్రభాకర్‌లు ఏదోమాట్లాడుకుంటూన్న సమయంలో జోసఫ్ అనే యువకుడు ఉత్సాహంగా ప్రవేశించి క్రిస్టమస్ గ్రీటింగ్స్ అందించి అప్యాయంగా హృదయ పూర్వకంగా ఆజాద్‌ని, ప్రభాకర్‌ని కౌగిలించు కున్నాడు "త్రివేణిసంగమం"ను దర్శించినంతగా ఖాన్‌కు ఆనందం కల్గింది, జోసెఫ్ తనను కౌగలించు కొన్నంతగా ఖాన్ మురిసి పోయాడు. ప్రతిమనిషి హృదయంలోనూ త్రివేణి సంగమం ఉంది- పులకరించి పోయాడు ఖాన్! జోసెఫ్ సెలవు తీసుకొని వెళ్ళి పోయాడు ఖాన్‌తో మిత్రులిద్దరూ సన్నిహితంనో

(తరువాయి 22పుటలో)

ఎల్లప్పుడు

లలిత కాఫీ పొడరునే వాడండి



లలిత కాఫీ వర్క్సు
జనరల్ బజార్,
సికింద్రాబాదు-1.

## మానవాతీతుడు

(11వ పుట నుండి)

వ్యవహరిస్తున్నారు. స్వదేశంలో బంధింపబడ్డ స్వతంత్ర్య జీవనంకంటే ఇక్కడి ఖైదు జీవితమే సుఖంగా ఉంది. తన యింటిలో వేడుకల సందర్భంతో కూడా ఇంత ఆనందం పొందియుండను— ఖాన్ అనుకున్నాడు.

మాటల సందర్భంలో అహమ్మదు ఆజాద్ సోదరుడేనని ఖాన్ తెల్సుకొని, మిక్కిలిగా భీతి చెందాడు. పశ్చాత్తాపంతో కుమిలిపోయాడు. వారి ఆదరణ ఆప్యాయత అతడ్ని కాల్చి వేస్తున్నాయి. అంతర్గతమైన బాధననుచుకోలేక పోయాడు. ఉర్దూలోనే ఆజాద్‌కు చెప్పి కాళ్ళపై బడి, పిల్లవాడిలా గోడుమని ఏడ్చాడు 'దైన్యంగా' భాయి. భాయి మీ మంచితనాన్ని నేను భరించలేను. మీ ఎదురుగానే ఉన్నాను నన్ను కసిదీరా హింసించి ప్రతీకారం తీర్చుకోండి "క్షణక్షణానికి అతని కంఠంపూడుకుపోతూంది రెండు బరువైన కన్నీటి చుక్కలు వేడిగా ఖాన్‌పై పడ్డాయి. అవి ఆజాద్ మనసులోని ఆవేదనాగ్నిలో వెడెక్కాయి ప్రభాకర్‌కు గుండెలో కెలికినట్లయింది. ఆజాద్‌కు హృదయం అవి భారంగా ఉంది.

"ఖాన్, ఖాన్! లే! లే! జరుగవలసింది జరిగితీరుతుంది. ఎవరి చేతల కెవరు బాధ్యులు? నా సోదరుడు దేశంకోసం, దేశప్రతిష్టకోసం ప్రాణాలిచ్చిన మహామనిషి అని నన్ను నేనే ఓదార్చుకుంటాను. ఖాన్! నీకు మందుతీసుకోటానికి టయమయింది మందు తెస్తానుండు!" ఆజాద్ మందు తేవటాని కెళ్ళిపోయాడు. అతని వాక్కులు శ్రోతలిద్దరినీ దిగ్భ్రాంతులుగ చేశాయి. ప్రభాకర్‌కు చెప్పలేనంత బాధగ ఉంది. గుండెలో, ఆజాద్ హృదయావేదన అవశ్యం నీవు మానవాతీతుడవు ఆజాద్, నా మిత్రుడ వయినందుకు గర్విస్తున్నాను. నేను. ప్రభాకర్ అనుకున్నాడు.

× × ×

## విజయోస్తు

—తంగెళ్ళ పాండురంగశర్మ

విజయేందిర ప్రభంజనం
దశదిశలా వీచింది!
ప్రజలందరు మరొక్కమారు
విజయధ్వజ మెత్తారు!!
పురుషులతో సమముగా
స్త్రీలందరు నిలిచారు!
పౌరుషం హృదయంలో ఉప్పొంగగ
ఎల్లరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు!!
ఇదిమన 'కాంగ్రెస్' అని
ఇది మన కర్తవ్యమని!
అందరు ఒక్క బాటపై
విజయరథం చేపట్టారు!!
ఇదే మన భారతీయత అని
ఇదే మన జాతీయత అని!
తెలుసుకున్నారు ఎన్నుకున్నారు
అదే మన భారతీయుల ఘనత!!
ఇది ప్రజలందరి విజయం
ఇది మన సంస్థకు సుస్థిరత్వం!
ఇది వాగ్దానాలకు విజయం
ఇది నవశకానికి తొలి నిదర్శనం!!

## రాష్ట్ర ఆర్థికపరిస్థితి

(4వ పుటనుండి)

లేదు. అందువల్ల ధరల నదుపులో పెట్టడం వీలులేకుండా పోతున్నది.

ఈ ధరలు పెరుగుతున్నందువల్ల అనుకున్న కార్యక్రమాలు మధ్యలోనే ఆగిపోవడం సంభవిస్తున్నాయి. దీనిని బట్టి చూస్తే రాష్ట్రానికి వచ్చే అయిదు సంవత్సరాలు గడ్డురోజులనే చెప్పాలి కనుక అటు ప్రభుత్వము ఇటు ప్రజలు పొదుపుగా నిధులను వినియోగించుకోవలసిన సమయం ఇది. లేనిచో తలపెట్టిన అభివృద్ధి ప్రణాళిల మధ్యలనే ఆరిపోయే ప్రమాదం వుంది.

## బీదల పాట్లు

(12వ పుట నుండి)

ఉత్తమంగా పాత్రపోషణచేశారు.

చిత్ర నిర్మాణం గురించి చెప్పుకోవాలంటే- ఈచిత్రం సారధీస్టుడియోస్‌లో నిర్మాణమైన చిత్రాల సరసకు చేరుకోజాలదు. అన్ని పాత్రలూ మాటరఫ్ ఫాక్ట్‌గానే నటించారు కె.వి. మహదేవన్ బాణీలుగాని నేపథ్యావాద్య రచనగాని పేలవంగా ఉన్నాయి డి.వి. నరసరాజు సంభాషణలుకూడా అతుకుల బొంత స్థాయిలో నడిచాయి శ్రీ వితలాచార్య సాంఘిక చిత్రం అందునా నాగేశ్వరరావుతో తీయడం ఇదే మొదలుకాబట్టి ప్రత్యేక విలువలకోసం చూసినప్పుడు తీవ్రమైన నిరాశయే కలుగుతుంది. జానపదాలకు సరిపోయేటంత శ్రద్ధమాత్రమే సాంఘికాలకు తీసుకోవడం వల్ల శ్రీ వితలాచార్య చిత్రం విలువల్ని తగ్గించి నట్లయింది హేమా హేమీలంతా ఉన్నచిత్రమైనప్పటికీ రావలసిన ఎఫెక్టుగాని, ఉండవలసిన టెంపోగాని లేదు. సని, వేశకల్పన కూడా ఇమెచూర్‌గాఉంది కోటయ్య జీవితంలో వచ్చిన వివిధ దశల కనుగుణమైన నటనలోగాని మేకప్‌లోగాని నాగేశ్వరరావు సిద్ధహస్తుడనిపించుకోలేక పోయిన చిత్రం "బీదలపాట్లు"